# పాత్రికేయుల సంక్షేమమే టీజేఎఫ్ లక్ష్యం



- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సేవలు మరువలేనివి
- ఈనెల 18న జరిగే ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభను జయప్రదం చేయండి
- టీజేఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు కల్లోజు శ్రీనివాస్
- అశ్వరావుపేటలో టీజేఎఫ్ సభ్యత్వ నమోదు విజయవంతం



**శామ్, డిసెంబర్12(కెరటం ప్రతినిధి)**

పాత్రికేయ సంక్షేమమే లక్ష్యంగా టీజేఎఫ్ యూనియన్ ముందుకు పోతుందని అంతేకాకుండా జర్నలిస్టులకు అండగా ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందని ఆయన సేవలు మరువలేనివని టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలో టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) యూనియన్ సభ్యత నమోదు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ముందుగా జర్నలిస్టులు పలు సమస్యలను యూనియన్ జిల్లా కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. వారు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కమిటీ హామీ ఇచ్చింది. అనంతరం జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభ ఖమ్మం లో జరుగుతుందని ఈ సభను జర్నలిస్టుల మిత్రులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ అభివృద్ధికి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ కృషి మరువలేనిదన్నారు. కరోనా కాలంలో జర్నలిస్టులను ఆదుకున్న ఘనత అల్లం నారాయణకే దక్కుతుందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం పిల్లల చదువుకులకి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఇంతటి సంక్షేమ కార్యక్రమాలు ఏ ప్రభుత్వంలో జరగలేదన్నారు. అల్లం నారాయణ సారథ్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు జారి అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. జర్నలిస్టుల యూనియన్లకు అతీతంగా అల్లం నారాయణ సేవలు చిరస్మరణీయమన్నారు. హెల్త్ కార్డుల ద్వారా జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ ఆరోగ్య సేవలు అందుతున్నాయంటే అది అల్లం నారాయణ పుణ్యమే అన్నారు. టీజేఎఫ్ యూనియన్ అభివృద్ధికి యూనియన్ సభ్యులు కృషి చేయడంతో పాటు ఐక్యంగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందని కల్లోజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెంజు జిల్లా అధ్యక్షుడు వట్టి కొండ రవి, ఉపాధ్యక్షులు నరసింహారావు, చంద్ర నరసింహారావు లక్ష్మణ్, మహమ్మద్ షఫీ, కందుకూరి ఈశ్వర్‌తో పాటు అశ్వరావుపేటలో పనిచేస్తున్న వివిధ పత్రికల మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా టీజేఎఫ్ జిల్లా కమిటీ జర్నలిస్టులకు అందిస్తున్న సేవలను అశ్వరావుపేట నియోజకవర్గ పాత్రికేయ మిత్రులు కొనియాడారు.

